నటీనటులు

నటకావతంస స్థానం నరసింహారావు	నారద
చిరంజీవి రాజు	బాలకృష్ణ
,, లోకయ్య	2 వ కృష్ణ
ఇ. యస్. నాథన్	తరుణకృష్ణ
టి. ఆర్. శేషన్	రాధభర్త
గురుమూర్తి ఆచారి	కంస
సూరిబాబు	గోపాలుడు
జానకిరామయ్య	నంద
వెంకోబారావు	వసుదేవ

స్వరకిన్నెర లక్ష్మీదేవి	రాధ
కోకిల	సత్య
రుక్మిణీబాయి	రుక్మిణీ
సుబ్బలక్ష్మి	రాధఅత్త
కె. కె. బాయి	యశోద
రుక్మిణీదేవి	దేవకి

ఇంకా సుబ్బారావు, రత్నం, చంద్రకుమారి, బిజ్జి మొదలగువారనేకులు పాల్గొనిరి.

కథాసంగ్రహము.

ప్రకృతి పురుష సమాగమార్థమై ఆందోళించుచుండును. సుధార్ణవ తీరమున ఋషికోటి ప్రార్థించును. పాలకడలి యత్తుంగతరంగహస్తముల జోహారుచేయుచుండ అహిశయ్యాం పీతాంబరుడు లక్ష్మీసమేతుడై ప్రత్యక్షించి అభయమిచ్చును.

భూభారావతరణార్థమై మహావిష్ణువు వ్రేపల్లెలో జన్మించును. గోపికలు శ్రీకృష్ణు నుయ్యాలల నూపుచుందురు. నందుడు పుత్రజననోత్సవము చేసి బ్రాహ్మణులకు భూరి దక్షిణ లిచ్చుచుండును. హరబ్రహ్మేంద్రులు బాల భైరవాకారులై బాలకృష్ణసందర్శనాభిలాషులై రాగా నందుడు వారిం బూజింపబోవును. వారు కృష్ణదర్శనానంతరమున బూజ లందుకొను మందురు. నందుడు బాలభైరవులను కృష్ణునియుయ్యాలకడకుం గొంపోవును. బాలకృష్ణుడు వారిం గని నవ్వి విశ్వరూపధరు డగును, నందయశోదలు మూర్ఛిల్లుదురు. మహావిష్ణువు రూప ముపసంహరించుకొనును. నారదుడు ప్రవేశించును. జరిగిన అద్భుతసంఘటన యశోద నారదున కెరిగింప నారదుడది విష్ణులీలయని వర్ణించి గానము చేయుచు నిష్క్రమించును.

కంసుడు మేడమీదనుండి చూచుచుండ కంసభటులు విష్ణుభక్తులను బాధించుచుందురు.

యమునాతీరమున బాలకృష్ణు డొక చెట్టెక్కి మురళి మ్రోయించుచుండును. గోపబాలు రాలమందలు గాయుచుందురు. కొందరు గోపికలు రాధ అన్నము గొనివత్తురు. గోపబాలురు చల్ది లారగించుచుండ రాధాకృష్ణులొక వివిక్తప్రదేశమున జేరి ప్రణయసంభాషణము చేయుచుందురు. గోపబాలురు భోజనానంతరము బంతు లాడుకొందురు. యమునలోబడ్డ బంతికై శ్రీకృష్ణుని ప్రార్థింప నతడు బోవనుంకింప గోపబాలురు కాళీయుని దుండగములు వివరించి వారింతురు. కృష్ణుడు యమున జొచ్చి కాళీయునిచే పట్టుబడును. నందయశోదలు విని దుఃఖించుచు వచ్చి



యమునాతీరమున మూర్ఛిల్లును. రాధ రొమ్ముకొట్టుకొని యేడ్చి పరవశయగును. కృష్ణుడు కాళీయునిచే పట్టుబడ్డవాడు వలె కొంత నటించి మేను పెంచి కాళీయుని శిరస్సులు క్రుంగిపోవ నృత్యము చేయును. కాళీయుడు రక్తములు క్రక్కుచుండును. కాళీయుని సతులిరుపార్శ్వముల నిల్చి కృష్ణుని నుతించి పతిభిక్ష కోరుదురు. కృష్ణుడనుగ్రహించి కాళీయుని రక్షించును. రాధా యశోదా నందులు గోపబాలురు సంతసింతురు.

యమునాతీరమున నొకానొక పున్నమరేయి కృష్ణుడొక వేదిక నలంకరించి మురళీ వాయించుచుండును. గోపబాలురలో నొకడు 'వేణుగానమున సారస్యము లేదు. రాధయున్న రసవంతమగు' నని వేళాకోళము చేయును. రాధ ప్రవేశించును. రాధ మంగళసూత్రమును చూపి దుఃఖించును. కృష్ణుడు రాధ నూరడించి పరిణయ పావిత్ర్యము వివరించును. వీరి ప్రణయ సంభాషణమును దారింబోవు పౌరకాంతలు విని యపార్థము చేసికొని ముచ్చటించుచు బోవుచుండ రాధ మగడు విని వ్యాకులపడుచు వీధిలో నడుమనుండి రాధాకృష్ణుల స్నేహమును గూర్చి గుసగుసలాడు పౌరులను పలుచోట్ల చూచి క్రోధారుణిత నేత్రుండై యిల్లు చేరును.

క్రుద్ధయయిన రాధ అత్త అంట్లు తోముకొనుచుండును. తలదువ్వుకొను రాధ నుద్దేశించి కృష్ణస్నేహము తగదనును. రాధ ఆశ్చర్యపడి 'శ్రీకృష్ణుడు పసివాడు. అతని స్నేహము కలదనుట వింతగా నున్న' దని వాదించుచుండును. మగడు ప్రవేశించి భార్యను గద్దించి శ్రీకృష్ణునితో స్నేహించిన నీకు శాస్తిచేయుదునని హుంకరించును. రాధ వారి అజ్ఞానమునకు అచ్చెరువందుచు కృష్ణనిష్ఠతో తన చెలిమి పవిత్రమైనదని యుగ్గడించును.

యమునాతీరమున కృష్ణుడొంటరిగా కూర్చుండి విచారపడుచుండును. ఒక గోపబాలుడు ప్రవేశించి రాధ బాధలను వివరించును. కృష్ణుడు రాధ నెట్లయినం గొనితెమ్మని బలిమాలును. గోపబాలుడు వల్లెయని రాధను గొనివచ్చుటకై వెళ్ళును. రాధ అత్త మగడు రాధను కృష్ణస్నేహము మానుమని బెదరించుచుండును. రాధ తర్కించుచుండును. రాధ మగడు తల్లిని వాకిట కావలియుండుమని చెప్పి నందయశోదలకీ వృత్తాంతము చెప్పవత్తునని వెడలిపోవును. గోపబాలుడొక ఆవుదూడ నెత్తుకొని రాధ యింటికి వచ్చి దూడనింటిలో విడిచి 'అవ్వా' ఆ వరచుచున్నది. దూడ మీయింట దూరిన దని రాధ అత్తను మోసగించి యింట ప్రవేశించును.



ఆవుదూడ కృష్ణునికడనుండి సందేశము దెచ్చెనని ముచ్చటించుచుండ గోపబాలుడు రాధకడకువచ్చి కృష్ణుని సందేశంబు వినిపించి తాను రాధ వేషము వేసుకొని రాధకు తన వేషము వేసి యిల్లు దాటించును. రాధావిరహమున యమున యొడ్డున నెదురు చూచుచున్న కృష్ణుడు, మారువేషమున నున్న రాధను గుర్తింపజాలక గోపబాలుడనుకొని రాధయేమయ్యెను, వచ్చునా రాదా? యని ప్రశ్నించెను. రాధ గోపబాలునివలె నటించుచు, కృష్ణుని గమ్మత్తు చేయును (ఈదృశ్యము దర్శనీయము. సంభాషణ మిక్కిలి చమత్కారముగా నుండును.) కడకు రాధ నిజరూపమున దర్శనమిచ్చును. కృష్ణుడు విభ్రాంతిపడి రాధను మెచ్చుకొనును. (ఇందు రాధాకృష్ణుల ప్రణయ సంభాషణ మర్థవంతము ప్రకృతిపురుషుల సమావేశ మెవరి శరీరములను పులకితము చేయదు!



స్వర్గీకానంద పారవశ్యమున ప్రొద్దుపుచ్చు రాధాకృష్ణుల కాళరాత్రి నిమేషమువలె ముగిసిపోయినది. కోడి కూసినది. యమునా స్నానమునకు వచ్చు గోపికలను చూచి కృష్ణుడు రాధ నంపుంచి యమునలో మునిగియుండును. స్నానమాడు గోపికలు కృష్ణస్పర్శచే పులకితపడుచు ముచ్చటించుకొందురు. (చూడతగినది) వస్త్రాపహరణము (క్రొత్త ఫక్కీ)

గోపికలు రాసక్రీడలచే ధన్యులం జేయుమని ప్రార్థింతురు. కృష్ణుడు రాసక్రీడ కుపక్రమించును.

రాధ అత్త వాకిట గురకపెట్టి నిద్రించుచుండును. రాధమగడు వచ్చి నిద్రించుచున్న తల్లిని చూచి కేకలువేసి యింట ప్రవేశించి రాధవేషమునున్న గోపబాలకుని కౌగిలించుకొని ముద్దిడబోవును. గోపబాలకుడు ముక్కును కరచి లేచి పరువెత్తుచు వాకిటనున్న ముసలిదానిని తన్నిపోవును.(కడుపుబ్బ నవ్వు పుట్టించును

రాధమగడు ముక్కు బాధ నభినయించుచు మండిపడిలేచి బడితె తీసుకొని గోపాలుని వెంటాడును. స్నానార్థమై యమునకు బోయిన భార్యల కాలవిలంబనమున కనుమానపడుచున్న పౌరులు కొందరు, భార్యలపై పండ్లు నూరుచుండి పరువెత్తుచున్న గోపబాలుని, అతని వెంటాడు రాధమగని చూచి కర్రలు, కత్తులు పుచ్చుకొని వారిని వెంటాడెదరు రాధ భర్త పౌరులతో వచ్చి రాసక్రీడచేయు కృష్ణుని బడియతో మోది క్రిందపడును. నా రాధను నాకు చూపుమని కృష్ణుని గద్దించును. కృష్ణుని హృదయము చూపగా రాధ కృష్ణుని హృదయ కమలాంతరమున ధ్యానసమాధియం దుండును, పౌరులు రాధ భర్త మోహితులై నాట్యము సేయుదురు.

హిమాలయపర్వతసానువుల తపస్సు చేయుమునులు కంసహతకుని మరణమును నారదుని ప్రశ్నింతురు. నారదుడు వానిమరణము సమీపించినదనియు కృష్ణుడు తృణావర్తాది రాక్షసులను సంహరించుట, మధురా ప్రయాణ సన్నాహమందగుట, వారితో వివరించి ధైర్యము చెప్పును.

మధురలో కంసభటులు విష్ణుభక్తులను బాధించుచుందురు. కృష్ణుని గొనిరమ్మని కంసు డక్రూరుని పంపును. (కంససభామందిరము, అక్రూరుడు కంసునితో కృష్ణలీలను వివరించుట హర్షదాయకము.)

అక్రూరుడు బలరామ కృష్ణులను మధుర కాహ్వానించుట. యశోద కంసుని క్రౌర్యమును దలచి కృష్ణుని బంపుటకు సంశయించును. అక్రూరుడు కృష్ణుని మహాత్మ్యమును బోధించును. యశోద కుమారుని దీవించి పంపును. రథము పోవుచుండును. రాధ ప్రళయకాల రుద్రాణి రూపమున రథమునాపి అక్రూరుని నిందించి కృష్ణుని వారించును. కృష్ణు డోదార్చును. రాధ మహాకోపమున కృష్ణుని దూషించును. కడకు మూర్ఛిల్లును. (ఈ దృశ్యమున ఆశ్చర్యభయానకరసములు వెల్లివిరిసినవి) రథము నిర్గమించును.



కంస మరణము, దేవకీ వసుదేవుల బంధముక్తి కన్నకొడుకును ముద్దాడి దేవకీ వసుదేవులు పులకించిపోవుదురు విష్ణుభక్తులు విగతశృంఖలులై చెలరేగి కంసభటులను హతమార్తురు

యశోద కృష్ణు డాడుకొన్న బొమ్మలను జూచుకొని పుత్రవియోగమున దుఃఖించుచుండును. నారదుడు ప్రవేశించి యోదార్చును. ద్వారకకు బోయి నా బంగారుపట్టి శ్రీకృష్ణునకీ బొమ్మల నిమ్మని మూటగట్టి పంపును. నారదుడు నారాయణుని లీలలు మహాత్మ్యమును వర్ణించి సెలవుపుచ్చుకొని ద్వారకకు ప్రయాణమగును.

ద్వారకలో కృష్ణు డంతఃపురమున సత్యభామా రుక్మిణి సమేతుడై యుండి చిత్రపటములను చూపి తన బాల్యక్రీడలు వర్ణించి జెప్పుచు యశోద పటము చూపి తల్లి ప్రేమను వర్ణించును. నారదుడు ప్రవేశించి తల్లిపంపిన బొమ్మలమూట నిచ్చును. కృష్ణు డదిచూచి ఆనందించుచుండ నారదుడు బంధుపరిత్యక్తయయి కృష్ణయోగినియైన రాధను రక్షింపుమనును. కృష్ణుడు స్మృతి నభినయించి రాధా సంత్రాణార్థమై అంతర్ధానుడగును. సత్యభామా రుక్మిణులు కృష్ణు డెక్కడయని నారదుని ప్రశ్నింతురు. నారదుడు అర్థగంభీరముగా ప్రత్యుత్తరించి వెడలిపోవును.

రాధ యింట బంధింపబడి కృష్ణుని బొమ్మను గోడపై చిత్రించుకొని ముచ్చటించుచుండును. ముద్దాడును. ఏడ్చును. క్రిందబడును. పొరలును, ఆత్మనింద చేసికొనును. రాధవంగడు చూచి బొమ్మను తుడిచి నాయింట నుండవలదు పొమ్మని వెండ్రుకలుపట్టి విదళించి బయటికి గెంటును. కృష్ణుడు లేనియింట నుండనని రాధ యున్మత్తవేషిణియై అరణ్యమున చెట్టును పుట్టను పల్కరించుచు వకువెత్తుచుండును. (దృశ్యము హృదయ విదారకము) రాధ చినిగిన పేలికలు దూగాడుచుండ కరుడుగట్టిన బాష్పములు చెక్కిళ్ళ నొప్పచుండ కచగ్రంథి దూగాడ యమునా తీరమున నొక పాషాణవేది నధిష్ఠించి నీటివంక జూచి నీవు రావా ? రావా ! అని దీనముగా పల్కరించుచుండును. వచ్చుచున్నానని ధ్వని ప్రకృతి నుండి వినిపింప రాధ తత్తరపడి ఆనందవికసితవదనయై దిక్కులుచూచి చంద్రబింబము యమునలో దోప కృష్ణుడని భ్రమసి నీట నురుకును. కృష్ణుడు హస్తము నీటదోచి రాధను లేవనెత్తి యొద్దుచేర్చుట. నీవు నా కృష్ణుడవు కావు, నా బాలకృష్ణుని వెదకెదనని పరువెత్తబోవ కృష్ణుడు బాలుడగును రాధ సంతోషించి బాలకృష్ణు నెత్తుకొని ముద్దాడును. రాధాకృష్ణు లోంకారాత్మకారాకారమున లీనమయ్యెదరు.

మంగళం.

పాటలు - పద్యాలు.

ప్రార్థన — మోహన

గరుడగమనా ! కమలనయనా ! భుజగపతిశయనా !
దేవదేవా ! అమృతభావా ! శరణమిడలేవా? ॥గరు॥
ఘోరసురరిపు చకితభూమిన్ మనుపు మఖిలేశా !
మేలుకొనవేలా? వరాకా? ముదితమునిలోకా ! ॥గరు॥

రాధ — భీంప్లాస్

హే ! నవమోహనమూర్తీ ! ప్రణవాంబరపరివర్తీ !
గానలోల ! స్వర్ణ చేల ! ॥హే॥
ఏమిసేతు నగధారి ! బ్రతుకజాల మురారీ !
కామపితా ! కరుణలేదా? మోముజూపి, నను నేద ॥హే॥

రాధ — ముఖారి

నిగమనిలయా ! నిగమనిలయా ! నిగమనిలయా !
బ్రతికినది రాధా ! శ్రీనాథా ॥నిగ॥
జగముపూచెన్ । స్వాంతమలరెన్ । సృష్టినిలిచెన్ ॥
నేమమూరెన్ । నీహృదయవీథిన్ । నేను నిలుతున్ ॥నిగ॥

రాధ — హిందూస్థాని కాఫి

హే ! మాధవ నీరదశరీర ! విముక్తినేయవో !
యదువీర ! ॥హే॥
సుధామూర్తి । నీకటాక్షము । లభింపదేమొ । బ్రదుక
నేమొ । ఆనదవయితి నక్కటకటా ॥హే॥



రాధ వసంతబిహారీ

మొరవినవా । మృదుభావా
గోపాల । గుణానంద ।
పలుకవా? దయగనవా?
నీతోడు । నిను వీడరా ।
మురళీగానలోల ॥నీతో॥
వరసుగుణా । కృష్ణా !
వనమాలీ। నాగుండె।నవసెర
నాతోపంబు।నడపరా ॥మొ

రెండవకృష్ణుడు—భాగేశ్వ
విరహ మెటులీద।నగునో రాధ
తగునా నిర్దయ । కన్నడసేయ
నీకృపలేదా?సఖినామీద॥విరహ
చెలువుడు కాన । చక్కనిదావ
కాయమునిల్పి నెకౌగిలిలేక విరహ

మూడవ కృష్ణుడు తిలంగ్

రాధా? రాదాయెగా । నామణిధామము
నాకు విశంకము ॥రాధ
ఆ యరవిందము! అబలాముఖమో
విరుల విలాసము । చిరునగవేమో
ఈమణి వేదిక । బాధకమాయెగా
తొగల పరిమళము । వెగటుగ దోచెగా ॥రాధ

మూడవ కృష్ణుడు సారం

గోకుల రమణీ! లోకవినోదిని
రాకా చంద్రనిభానన ॥రాధ
గోపవధూటీ! గౌరవకోటీ! గోకులా!
నవమోహన । మృదుపల్లవపాణీ

బాలకోకిలవాణీ ॥రాధ॥
ధీరమనోహర । వివిధవిలాసినీ
రాజిత గుణమణి । యువతీరమణి!
మాయాతీత ! విలాస విహారిణీ ॥గోకు॥

డ్యాన్సుపాట దర్బార్

కంసభూప! రాజరాజ । వందితచరణా ధీర
నిశిచరోరు । వంశతిలక ! నిరవధి సుఖదాయక ॥కం॥
మేరుధీర! మందగమన! మారసుందరాకార
మకరకుండలా । ధీరా! వీర! శుభాంగ
దానవకులనాథ! ధీర! ॥కం॥

గోపికల డ్యాన్సు పాట, దుర్గ.



నందగోప సుకుమార ।
సుందరాంగ శుభకరా
యాదవకుల రజనికరా
దానలోక దినకరా।నంద।
కామితవరదా!
దీనావనబిరుదయువతీమద
కుధరపవన! ప్రకృతి
సదన మధురవచన ॥నం॥
గోపికలు- గ్రూప్ సాం॥
జో జో! జో జో!
సుజనవశంకర! మధుకర
చికుర
మర్దిత నిశిచర।
కంసచ నరహ ముక్తివిలాసినీ
గమనా । సుగుణకలాప
శౌరి। పరంతప ।జోజో।



యదువీర బాల ।
హృదయకుసుమమున । బొదలు
మరందము । పూజలుగొనవా?
ముద్దువానీవా?
ముత్తెపుకోవా? బాలవతంగా ।
వసుతురంగా ॥జో జో॥

గోపబాలురు

గోమాలచిమి తల్లీ! కోర్కెలీయవే
దీనులకు । పేదలకు । దిక్కునీవేనమ్మా ॥గో॥
చెలువుగ నీకు మ్రొక్కి సింగారిస్తే
పుగమూ । జగమూ । తరిచ్చుతాది ॥గో॥
నెయ్యీ పాలూ నువ్వియ్యకుంటే
యగ్గియాగములు । నెగ్గవుతల్లీ ।
గగ్గోలెత్తది పెపంచమంతా
గొల్లలమూ । కొడుకులమూ । గంగమకూ బసుతులమూ
పిల్లా । మేకా । నుకిచ్చివాలి । సల్లని సూపులు సల్లుము తల్లీ ॥గ

రెండవ కృష్ణుడు - రాధ మిశ్రపహాడి

కృ॥ గుణయుతా । కువలయవినుతా ।
సదమలచరితా । సత్యాభిరతా
ప్రేమరాణి । ప్రాణమునీవ । బలమునీవా
ధన్యుడనైతి
రా॥ ఘనపాద । జలజవీధీ । చిరుతు పెన్మొనసై
ఆడుదాన । కావరా । దేవకీ । ముద్దులకూన ।
మోహనాకార । దాసినికాన
కృ-రా॥ ప్రేమపయోనిధి నీదుదామా
ప్రేమసుడిదోల్లల సాగుదామా

...డవ కృష్ణుడు - రాధ పహాడి

...॥ఆనందమాయెగదా! యెడద
భీవిశాల । భవ్యశీల । భళా । వేదవిదా । వరదా ॥ఆనం॥
కృ॥ అమలచరితా । అభిజాతా
ధృతిగనతే । గోకులదేవీ । ॥ఆనం॥
...॥ దేవాదిదేవుడవూ । శుభదా
నవీనమదనుడవూ । రమణా । ఆహా శుభ
మాయెన్ సామీ ॥ఆనం॥
కృ॥ ఓకల్యాణి । నాహృదయములో
హాయిగా । శయనింపుము దేవి
...॥ వేదాభరణా । రాధాకృష్ణా ।
కృ॥ సారసవదనా - స్వాగతమబల
...-కృ॥ గానము సేయుదమూ । ప్రణయిలత పెంపార ॥ఆనం॥

వసంతబహార్

రాధా సమేతా । కృష్ణా । సయగుణ ॥రా॥
నందకుమార । నవనీతచోరా ।
బృందావనచర । సుందరాకారా ॥రా॥
గోపీమనోహర । గోకులవాసా
శోభితమురళీ । గానవిలాసా
సుందర మన్మద । కోటిప్రకాశారాధా ॥రా॥

దుర్గ

...! హరే! । నమో! భవహరే
...వనజరతే । యదుకిశోరే
...నజఘనోజ్వల ।
...ంచనకింకణి । నిక్వణ
...లకిత । నిఖిలవసుందర ॥హే॥



నారద

ఘంటారాగం.



మంజుతర । కుంజతల । కేళిసదనే
ఇహవిలస । రతిరభస । హసితవదనే
ప్రవిశ రాధే । మాధవసమీపమిహ
కుసుమచయ । రచితశుచి । వాసగేహే
ఇహవిలస కుసుమ సుకుమారదేహే ॥ప్రవిశ॥
మధుముదిత । మధుపకుల । కలితరావే
ఇహవిలస । కుసుమశర ।
సరసభావే ॥మంజు॥

నారద

ఘూర్జరరాగం

ధీరసమీరే । యమునాతీరే । వసతివనే వనమాలీ।
గోపీపీనపయోధర మర్దన । చంచలకరయుగశాలీ
నామసమేతం । కృతసంకేతం । వాదయతే మృదువేణుం ॥ధీర॥
బహుమనుతే । నను తేతనుసంగత పవనచలితమపి రేణుం
ముఖరమధీరం, త్యజమంజీరం రిపుమివ కేళిషులోలం
చలసఖికుంజం । సతిమిర పుంజం
శీలయ నీలనిచోళమ్ ॥ధీర॥

ఉరసి మురారే - రుపహితహారే ఘనఇవతరళ
బలాకే । తటిదివపీతే। రతివిపరీతే రాజసి సుకృత విపాకే ॥ధీర

నారద

భూపాలరాగం

ఆదివిష్ణు వవతరించె, అఖిలబాధలంతరించె
అవనిభాగ్యమెంత హో ॥ఆది॥
పాలకడలి శేషశాయి గోళకోటి భవ్యదాయి
శూలపాణి. వాణీనాథ, సురమునిగణసేవ్య దభయ ॥ఆది॥

భూభామయె రాధయయ్యె
భూభర్తయె కృష్ణుడయ్యె
భువి, మెఱయగ, రాధాకృష్ణ
భానూతయమయ్యె నదిగో ॥ఆది॥
తెలుసుకోవరె మానులార
తెలుగవరె జ్ఞానులార
తెలుసుకోవరె ఖేచరమృగతతులతో నుమచయములార ॥ఆది॥
ఇంద్రాదులు జోత్యతులిడగ
బృందావని సతులాడగ
నందయశోదాసుతుడా
నందడోల నూగె డదిగో ॥ఆది॥
ప్రేమస్లైకు పుణ్యమెంతో
గోపిజన ధన్యమెంతో
గోపాలుర గీతామృత
దివాకృత భాగ్యమెంద ॥ఆది॥ (రచయిత:-స్థానం)

నారద సోహినీరాగం



హరిని సేవింపుమా మనసా ॥హ॥
హరినిజేర స్మరియించెడిజీవిని
హరిస్పృశించి క్షేమతధననిధ
దారిజవనీ పొరయనగనీ
సరసహారను విహార మొందనీ
హరిని ధ్యానమొన మరువక చేసిన
హరిసరిశ నమః నరిరిఇంగుపృదిదు హ
(రచయిత:-స్థానం)—

నారద



సీ॥ పసిగాపుజవరాండ్ర ప్రణయ సామ్రాజ్యంబు
పాలించు పావన బ్రహ్మచారి
పుట్టి పుట్టకముందె పూతనరక్తంబు
జుర్రిన మాయాకిశోరమూర్తి
లోకంబులను బొజ్జలో దాల్చి, లోకాన
జన్మమెత్తిన యైంద్రజాలికుండు
జలధివీచులదూగు చిలువమంచముమీద
దొంగనిద్దరవోవు దొడ్డవేల్పు
పుడమికన్న ముందు బుట్టిన వృద్ధుండు
ముసలితనము లేని ముద్దుశిశువు
అబ్జనాభుచరిత మర్థంబు గాదమ్మ
సురలకైన మౌని వరులకైన.

నారద

సీ॥ పట్టుచిక్కని తృణావర్తుని మర్దించి
తల్లిరొమ్మునఁ బాలు ద్రావినాడు
బలు వఘాసురుని రొమ్ములు దుమ్ముగా ద్రొక్కి
మోదంబుచే వేణు వూదినాఁడు
నలకూబరుల శాపములు వాపి పెనుబోటి
బరువున గునగునఁ దిరిగినాఁడు
యజ్ఞఘాతుకులగు నసురుల శిక్షించి
దిక్కులకు శాంతి ముద్రించినాఁడు
మృత్యువును బిల్చికొన్నట్లు మేనమామ
కంసహతకురిందు చల్లగా కబురుసేయ
మొన్న మొన్నన మథురకు బోయినాడు
దంభగోపాలుడగు యశోదమ్మ కొడుకు.

మూడవ కృష్ణుడు

సీ॥ వెలిగించితివి భూమివలయంబు కను విప్ప
దిక్చక్రముల భక్తిదీపకళిక
వెలయించితివి నాకు వలపు వన్నెల మనో
హరమైన భావసింహాసనంబు
నాటించితివి నీవు నాకు శాశ్వత శర
ణ్యంబైనకీర్తి బృందావనంబు
సహియించితివి బంధుజనము లాగము చేసి
తలనెత్తు కటికి నిందాశతంబు
ప్రమదమునఁ దేలి యొక్కొక్క రక్తనాళ
మూగుచున్నది నీ మహాత్యాగమునకు
స్వాగతము నీకు నాయాత్మ పంజరమున
గోపురంబుండు మింక బంగారురాధ

రెండవ కృష్ణుడు



చ॥ మడుపున గాగి వీడు పరిమా
ర్చిన జీవుల దీనఘోష, నా
యెడదఁ బ్రతిధ్వనించెడి, న
హీంద్రుని దగ్గఱచుట్టమైన నే
విడువను గాని, యో యురగ
భీతమృగేక్షణలార! యారడి
లుఁడు, క్షమియింతు నీచెనటి
లోభుని మీపతిభక్తి కల్మిచే.

అహూరుడు

ఉ॥ ఆ నవనీతచోరుని మహత్త్వము
కొంచెము చిత్తగింపుమో
దానవనాథ నీదుభుజదర్పము వెన్నని
ముందుపోగడం
బోవిను లో మహామహుని
ముత్తెపుటూయెల పట్టెమంచముల్
కానని వెన్నముద్దయగు
తృష్ణతతో, వానివరాలబొజ్జరున్



రాజమండ్రి, శ్రీ పాండురంగా ముద్రాక్షరశాల 8-10-39-10,000

టెక్నీషియన్స్

కెమెరా అండ్ డైరక్షను:

ఆనందప్రసాద్ కాపూర్

అసిస్టెంటు:

టి. ఆర్. శేషన్

ఫోటోగ్రాఫి:

వాసుదేవ కర్ణాటికి

అసిస్టెంటు:

జె. గోడ్కే

రికార్డింగ్ ఇంజనీరు

జి. ఎల్. మోలే

అసిస్టెంటు:

మండోటి

మ్యూజికల్ డైరక్టరు:

హెచ్. ఆర్. పద్మనాభశాస్త్రి

అసిస్టెంటు:

జోస్యుల జానకిరామయ్య

బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్

దాదా చాందేకర్

ఆర్టు డైరక్టర్:

షి. హెచ్. పల్నిట్కర్

ఎడిటర్:

కోగేకర్

ప్రొడక్షన్ మానేజరు:

బి. డి. పాటిల్

ఎస్. వేణుగోపాల్

స్టోరీ అండ్ ఆర్టు పబ్లిసిటి

గజపతిరాయవర్మ

టి. భీమారావు

కవి: కవికోకిల కవితావిశారద: జి. జాషువా

ప్రొడ్యూసర్సు: లక్ష్మీసినీటోన్., మద్రాసు.

స్టూడియో: హన్సు పిక్చర్సు, కొల్హాపూరు.

Sree Panduranga Press, Rajahmundry.—1939